1st Happy Work Anniversary. Year

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక

Good for Health · Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 19 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


## దీర్ఘకాలిక సమస్యకు
# పరిష్కారం దిశగా..

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం
- మూడు గ్రూపులుగా విభజించి వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తయారు
- తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం జస్టిస్ షమీమ్ అక్తర ఏక సభ్య కమిషన్
- ఎస్సీల్లో 3.288 శాతంగా ఉన్న వెనుకబడిన 15 కులాలను గ్రూప్-1లో చేర్చి వీరికి 1శాతం రిజర్వేషన్లు
- మధ్యస్థంగా లబ్ధిపొందిన 62.748 శాతంగా ఉన్న 18 కులాలను గ్రూప్-2లో చేర్చి వీరికి 9శాతం రిజర్వేషన్లు అమలు



హైదరాబాద్

దీర్ఘకాలికంగా ఎటూ తేలకుండా ఉండిపోయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఆమోదించింది. గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పుతో ఎస్సీ వర్గకరణకు లైన్ క్లియర్ కావడంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. తాజాగా తెలంగాణ శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా.. వీటిని వివిధ గ్రూపులుగా విభజించి అమలు చేయనున్నారు. ఇప్పటివరకు ఎస్సీ సామాజికవర్గంలో మాల, మాదిగలతో పాటు ఇతర ఉప కులాలందరికీ కలిపి ఈ రిజర్వేషన్లు అమలు చేసేవారు. దీంతో తక్కువ శాతం జనాభా ఉన్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నారంటూ అనేక ఉద్యమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో - మిగతా3లో



తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు

# 'సుప్రీం' నోటీసులు!

- కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.
- కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్
- స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు

# ఇదేమి ప్రభుత్వం



- కృష్ణన్ అవర్ లేకుండా అసెంబ్లీనా
- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం పారిపోతుంది
- ఈరోజు కీలకమైన ప్రశ్నలు ఉన్నాయని సమాధానం చెప్పలేక ప్రశ్నోత్తరాలను రద్దు చేసుకుంది
- బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలపై సమాధానం చెప్పలేక ప్రభుత్వం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది
- సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను సైతం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు.



## ఓటర్ ఐడీతో
# ఆధార్ లింక్

- సీఈసీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి కీలక భేటీ!
- ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది
- ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి.
- దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్ల సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ

## బీసీ సంఘాలు
# అలా చేయొద్దు

- ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయి
- ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారు
- దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోంది
- ఉమ్మడి ఏపీకి దళిత సీఎంను చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌దే
- 2026 జనగణన పూర్తి కాగానే ఆ లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతాం
- రిజర్వేషన్లు పెంచడం వాటిని సహేతుకంగా పంచడం మా బాధ్యత
- బీసీలు రాహుల్ గాంధీకి అభినందనలు తెలపాలని
- భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు
- రేవంత్ కీలక సూచన



హైదరాబాద్

పూర్తి పారదర్శకంగా కులగణన సర్వేను పూర్తి చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బీసీ సంఘాలతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం చాలా పోరాటాలు జరిగాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు. 2004లో ఉషామెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కారానికి ఆనాడే కాంగ్రెస్ ప్రయత్నించిందని చెప్పారు. ఇన్నాళ్లకు తాను సీఎంగా ఉన్నప్పుడు.. సమస్య పరిష్కారం కావడం సంతోషకరమని సీఎం రేవంత్ తెలిపారు. దేశవ్యాప్తంగా దళితులకు కాంగ్రెస్ అండగా ఉంటోందని ఉద్ఘాటించారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు - మిగతా3లో

# సివిల్ సప్లై అధికారుల ఇష్టా రాజ్యం

షణ్ముఖ వెలుగు కోరుట్ల ప్రతినిధి మార్చి 18

తెలంగాణా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కొంతమంది రైస్ మిలర్లపైన మాత్రమే సివిల్ సప్లై అధికారులు ఏరి కోరి కేసులను నమోదు చేస్తున్నారు రైస్ మిల్లర్లు సిఎంఆర్ క్రింద దించుకున్న ధాన్యం మిల్లింగ్ చేసి ఇవ్వడానికి సమయం ఉన్నాగాని ఉన్నతాధికారుల ఆదేశాలంటూ జగిత్యాల జిల్లాలో జిల్లా వ్యాప్తంగా కేవలం ముగ్గురు రైస్ మిల్లర్ల పైన మాత్రమే క్రిమినల్ కేసులు, ఆర్ ఆర్ ఆక్ట్ కేసులు పెట్టిన తర్వాత కూడా ఆ మిల్లర్లను బియ్యం పెట్టాలంటూ మానసిక వేదనకు గురిచేస్తున్నారు. కానీ జగిత్యాల జిల్లాలో గడువు తీరిన తర్వాత సీ ఎం ఆర్ క్రింద బియ్యం పెట్టని ఇంకా చాలా రైస్ మిల్లులు పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు అధికారుల వ్యవహారం మిగతా రైస్ మిల్లర్లకు చర్చనీయాంశం అవుతుంది. జిల్లాలోని చాలా రైస్ మిల్లర్ల వద్ద నుండి మూడు పంటలకు సంబంధించిన బియ్యం బకాయిలు చెల్లించకపోయినా అట్టి మిల్లర్ల మిల్లులలో వద్ద నిలువల్లో తేడాలున్నా తూ తూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు మిల్లర్లు బాహాటంగానే అనుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలో 2022-23 ఎండాకాలం లో 73 రైస్ మిల్లులకు 2 లక్షల 64 వేల 503 టన్నుల వడ్లను కేటాయించారు. ఇలా కేటాయించిన వడ్ల నుండి మిల్లర్లు 1 లక్ష 49 వేల 439 టన్నుల వడ్లను మిల్లర్లు సంస్థ కు అప్పగించారు. కానీ ఇప్పటి వరకు ఇంకా 1 లక్ష 15 వేల 064 టన్నుల వడ్లను ఇప్పటి వరకు మిల్లర్లు పౌరసరఫరాల సంస్థకు అప్పాజెప్పకున్నా ఆ రైస్ మిల్లుల పైన ఎలాంటి చర్యలు చేపట్టకుండా అధికారులు కాలయాపన చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికోడుతున్నారు అంతే కాకుండా ఇప్పటి వరకు జిల్లాలోని ఆయా మిల్లుల వద్ద నుండి 2023-24 వానాకాలం, 2023-24 ఎండాకాలం మరియు 2024-25 వానాకాలం వడ్లు అంటే ఒక్కో మిల్లరు వద్ద మూడు సీజన్ లకు సంబందించిన వడ్ల విలువ కొన్ని వందల కోట్ల లో ఉంటాయి.ఇలా బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లకు మళ్ళీ ఇప్పుడు కోతకు వచ్చే 2024 - 2025 రబీ సీజన్ కు వచ్చే వడ్లు సిఎం ఆర్ క్రింద దించుకోవడానికి బకాయి ఉన్న మిల్లర్లు, అధికారుల మధ్యన ఒక అంగీకారం కుదుర్చుకున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి అందుకే జిల్లాలోని రా రైస్ మిల్లర్లు ఐనా బాయిల్డ్ రైస్ మిల్లర్లు ఐనా పాత బకాయిలు ముట్టు జెప్పిన తర్వాతే అట్టి మిల్లర్లకు వచ్చే 2024-2025 ఎండాకాలం సీజన్ వడ్లు కేటాయింపులు జరపాలని పలువురు మిల్లర్లు అధికారులను కోరుతున్నారు.

| Sl.no | mill code | Name of the rice mill | location | Balance paddy | RO lifted Qty up to 31.01.2025 | Balance auction paddy |
|---|---|---|---|---|---|---|
| 25 | 174214 | SRI LAXMI INDUSTRIES, AMBERPET VELGATUR | Ambaripeta | 2467.556 | 1386.227 | 1081.329 |
| 26 | 20582 | VIGNESHWARA AGRO INDS MADHAPUR KORUTLA | Madhapur | 6086.174 | 3439.101 | 2647.073 |
| 27 | 174142 | MAHALAXMI INDUSTRIES KONDRIKARLA | Kondrikarla | 3813.462 | 2161.254 | 1652.208 |
| 28 | 174818 | Vigneshwara Industries, Deshaipet | Govindaram | 3864.316 | 2238.109 | 1626.207 |
| 29 | 20212 | SHAKTHI INDS CHELGAL JAGITYAL | Chelgal | 3620.933 | 2110.000 | 1510.933 |
| 30 | 173738 | GAGAN TRADERS CO GUNA INDUSTRIES | Nookapalle | 3851.993 | 2273.303 | 1578.690 |
| 31 | 174340 | SS RICE INDUSTRIES | Medipalle | 2757.106 | 1640.862 | 1116.244 |
| 32 | 174366 | Rajarajeshwara Industires, Sankenapalli | Sankenapalle | 3597.088 | 2140.930 | 1456.158 |
| 33 | 20584 | SURABHI SURYA RICE INDS MEDIPALLY | Medipalle | 2217.269 | 1342.873 | 874.396 |
| 34 | 174338 | SRI SANTHOSHIMATHA INDUSTRIES | Gullakota | 3675.238 | 2244.865 | 1430.373 |
| 35 | 174362 | Sri Ramalingeshwara Industires, Kishanraopet | Kishanraopeta | 1372.622 | 852.640 | 519.982 |
| 36 | 177379 | S V Agro Industries, Chinnapur | Chinnapur | 4358.026 | 2728.895 | 1629.131 |
| 37 | 174372 | Chaitanya Industries, Rangapur | Rangapur | 3987.719 | 2524.951 | 1462.768 |
| 38 | 173728 | AMRUTHA AGRO INDUSTIRES | Namilikonda | 3124.388 | 2028.592 | 1095.796 |
| 39 | 20239 | GUNA INDS NOOKAPALLI MALLIAL | Mallial | 3671.635 | 2402.683 | 1268.952 |
| 40 | 20638 | VENKATASAI INDS , PUDUR | Pudur | 4767.660 | 3124.740 | 1642.920 |
| 41 | 174356 | Srinidhi Industires, Kishanraopet | Kishanraopeta | 2837.006 | 1871.579 | 965.427 |
| 42 | 175945 | BHAGYALAXMI AGRO INDUSTRIES SATARAM | Sataram | 3734.099 | 2469.241 | 1264.858 |
| 43 | 173318 | Harikrishna Enterprises co Shivaramakrishna | Madhapur | 2467.274 | 1740.982 | 726.292 |
| 44 | 177439 | Nizam Agro Industries Paraboiled Rice Mill, Peddapur | Metpally | 3585.324 | 2604.608 | 980.716 |
| 45 | 173712 | DURGA BHAWANE RICE INDUSTRIES | Sankenapalle | 2879.532 | 2127.759 | 751.773 |
| 46 | 174330 | SRIMANNARAYANA INDUSTRIES | Namilikonda | 4375.103 | 3239.111 | 1135.992 |
| 47 | 174180 | SRI RAMANJANEYA INDUSTRIES | Nachupalle | 2224.586 | 1657.426 | 567.160 |
| 48 | 176145 | SLNS Paraboiled Rice Mill Joganpally | Joganpalle | 3967.414 | 3036.757 | 930.657 |
| 49 | 175913 | MADHAVI AGRO INDUSTRIES CHANDOL | Chendoli | 4437.230 | 3469.430 | 967.800 |

| Sl.no | mill code | Name of the rice mill | location | Balance paddy | RO lifted Qty up to 31.01.2025 | Balance auction paddy |
|---|---|---|---|---|---|---|
| 50 | 20103 | LAXMI GANESH M R M DHARMAPURI | Dharmapuri | 1486.226 | 1170.817 | 315.409 |
| 51 | 173694 | VIJAYA LAXMI INDUSTRIES GOLLAPALLY | Gollapalle | 1993.384 | 1596.620 | 396.764 |
| 52 | 20237 | SRI LAXMI GANESH INDS CHEPYAL KODIMYAL | Cheppial | 2489.411 | 2003.067 | 486.344 |
| 53 | 20238 | SRI LAXMI NARASIMHA INDS CHEPYAL KODIMYAL | Cheppial | 2995.352 | 2434.688 | 560.664 |
| 54 | 173718 | SAI SUDHA INDUSTRIES | Sankenapalle | 2686.759 | 2249.624 | 437.135 |
| 55 | 20105 | PARAMESHWARA INDS DHARMAPURI DHARMAPURI | Dharmapuri | 2624.421 | 2278.787 | 345.634 |
| 56 | 176999 | Sri Hanuman Agro Industries, Thakkallapalli | Thakkallapalle | 2076.822 | 1843.874 | 232.948 |
| 57 | 174972 | POOJITHA INDUSTRIES ENDAPALLY | Endapalle | 2428.545 | 2411.060 | 17.485 |
| 58 | 174364 | Sri Shiva Sai Agro Industires, Chendoli | Chendoli | 3424.910 | 3418.973 | 5.937 |
| 59 | 174210 | SURYA RICE INDUSTRIES | Rapalle | 3145.691 | 3142.736 | 2.955 |
| 60 | 174334 | MANIKANTA AGROTECH | Namilikonda | 2965.349 | 2962.574 | 2.775 |
| 61 | 174342 | SAMBASHIVA INDUSTRIES | Abbapuram G | 2921.334 | 2918.606 | 2.728 |
| 62 | 174336 | KAMADHENU AGRO INDUSTRIES | Namilikonda | 2676.177 | 2673.694 | 2.483 |
| 63 | 173714 | TSR RICE INDUSTRIES PVT LTD | Ibrahim Nagar | 2458.493 | 2456.230 | 2.263 |
| 64 | 173716 | SAI GANESH INDUSTRIES | Sankenapalle | 2305.367 | 2303.253 | 2.114 |
| 65 | 173938 | DHATTHA SAI RICE INDUSTRIES | Namilikonda | 1712.554 | 1711.039 | 1.515 |
| 66 | 174358 | Dharani Industires, Namilikonda | Namilikonda | 953.866 | 953.123 | 0.743 |
| 67 | 173732 | SRI HARI HARA AGRO INDUSTIRES | Namilikonda | 447.531 | 447.521 | 0.010 |
| 68 | 174368 | Annapurna Industires, Sankenapalli | Sankenapalle | 1557.581 | 1557.580 | 0.001 |
| 69 | 173730 | CHAAMUNDI RICE INDUSTIRES | Namilikonda | 2418.881 | 2418.881 | 0.000 |
| 70 | 174360 | Annadhatha Industries, Sankenapalli | Sankenapalle | 3836.257 | 3836.265 | -0.008 |
| 71 | 20112 | KRISHNA INDS KISHANRAOPET VELGATOOR | Kishanraopeta | 2139.910 | 2140.136 | -0.226 |
| 72 | 175917 | Maruthi Industries Kishanraopet | Kishanraopeta | 2041.704 | 2041.929 | -0.225 |
| 73 | 173710 | SRI LAXMI INDUSTRIES CHEPYAL | Cheppial | 629.916 | 787.382 | -157.466 |
| | | | | 264502.856 | 149438.069 | 115064.787 |



# మన్నె గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఐ (కృత్రిమ మేధస్సు) ద్వారా విద్యా బోధన

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 18:** జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నె గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ కృత్రిమ మేధస్సు ద్వారా మూడు, నాలుగు, ఐదు తరగతి పిల్లలకు తెలుగు గణితం ఇంగ్లీష్ బోధనలను ఏఐ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భీమారం మండల విద్యాశాఖ అధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఏఐ ద్వారా విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. జగిత్యాల జిల్లాలో మొదటి దశలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని అందులో భాగంగా భీమారం మండలం లోని మన్నె గూడెం ప్రాథమిక పాఠశాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయబడి ఏఐ ద్వారా (కృత్రిమ మేధస్సు) ద్వారా విద్యా బోధనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల కల్వకోట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, జడ్పీ హెచ్ ఎస్ మేడిపల్లి పిజి హెచ్ ఎం ఎండీ హమీద్, జడ్పీ హెచ్ ఎస్ కొండాపూర్ హెచ్ ఎం



సత్తార్ ఖలీద్, ఎఎపిసి చైర్మన్ దూలూరి కస్తూరి, మన్నె గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు బి. ఆంజనేయులు, యన్ అంజయ్య, కె. రామన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం

ఎస్సీ సెల్ మొగుళ్ళ పల్లి మండల అధ్యక్షులు ఒనపాకల ప్రసాద్

**షణ్ముఖ వెలుగు మొగుళ్ళ పల్లి మండలం ప్రతినిధి మార్చి 18:** నిరుద్యోగ యువకులకు చేయూత కోసం సోమవారం తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించారు రాజీవ్ యువ వికాస పథకం కింద ఒక్కరికీ మూడు లక్షలతో నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పన రెండు మూడు కేటగిరీలలో లబ్ధిదారులకు రుణాలు 35 లక్షల మంది లబ్ది పొందేలా 6000 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి దరఖాస్తు ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులు ప్రకటించడం హర్షనీయమని మొగుళ్ళ పల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఒనపాకల ప్రసాద్ తెలిపారు. గత పది ఏళ్లలో నిరుద్యోగులకు ఉపాధి లేక లోన్లు ఇవ్వక యువత ఆర్థికంగా నిర్వీర్యులైన సంఘటనలు అనేకంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో యువ వికాస పథకం ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో పాటు తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగరి ప్రీతం భూపాలపల్లి జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దండు రమేష్ మొగుళ్లపల్లి మండల దళిత కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీ నగరం మరోసారి మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా నిలిచింది. 2024–25 శీతాకాలంలో (అక్టోబర్ నుంచి జనవరి 31 వరకు) ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఇది ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే చాలా ఎక్కువగా. శుభవార్త ఏంటంటే.. ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది. గతేడాది ఇదే సమయంలో 2023–24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరం దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024–25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఢిల్లీతో పోలిస్తే భారీగా తక్కువ ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని.. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 సగటున క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబయిలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.

అయితే, ఢిల్లీలో కాలుష్యం తగ్గినప్పటికీ పరిస్థితి తీవ్రంగానే ఉందని డేటా పేర్కొంది. కాలుష్యం ఇప్పటికీ ఆరోగ్య ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 15 మైక్రోగ్రాములకు మించకూడదు. ఢిల్లీలో కాలుష్య స్థాయి



పదకొండు రెట్లు ఎక్కువగా ఉన్నది. ఢిల్లీతో పాటు ఇతర మెట్రో నగరాల్లో కాలుష్యం తగ్గించడంపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. మొదట వాహనాల కాలుష్యాన్ని నియంత్రించాలని.. ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహించాలని.. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు. పర్యావరణ అనుకూల పరిశ్రమలను స్థాపించేలా చూడాలని చెబుతున్నారు. కర్మాగాల నుంచి వచ్చే పొగపై కఠినమైన నియంత్రణ అవసరమని.. చెత్తను కాల్చడంపై నిషేధం విధించాలని చెబుతున్నారు. వాస్తవానికి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో పెద్ద ఎత్తున చెత్తను కాల్చివేస్తున్న విషయం తెలిసిందే. మొక్కలను నాటడం.. నగరాల్లో పచ్చదనం పెంపుపై దృష్టి సారించడం అవసరమని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

# అంతా ఛావా వల్లే.. అసెంబ్లీలో సీఎం ఫడ్నవిస్ కీలక ప్రకటన

**ముంబై:** నాగపూర్‌లో గత రాత్రి నుంచి నెలకొన్న ఉద్రిక్తతలకు ఒక రకంగా 'ఛావా' సినిమానే కారణమని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మొఘలాయి చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలనే డిమాండ్‌తో మొదలైన ఆందోళన కాస్త హింసాత్మకంగా మారడం.. ఆపై నెలకొన్న కర్ఫ్యూ పరిస్థితులపై ఆయన ఇవాళ అసెంబ్లీలో కీలక విషయాలు వెల్లడించారు. ఇక్కడ నేను కేవలం ఒక సినిమాను మాత్రమే తప్పుపట్టాలని అనుకోవడం లేదు. కానీ, ఇలా మాట్లాడక తప్పడం లేదు. శంభాజీ మహరాజ్ చరిత్రను ఛావా చిత్రం ప్రజల ముందు ఉంచింది. అదే సమయంలో పలువురి మనోభావాలు రగిలిపోయాయి. అందుకే ఔరంగజేబు మీద వ్యతిరేకత అంశం ఒక్కసారిగా తెర మీదకు వచ్చింది. అయితే.. ఇదంతా పక్కా ప్రణాళిక బద్ధంగా జరిగిన కుట్ర అని అనుమానాలు వ్యక్తం చేశారు. ఔరంగజేబు సమాధి తొలగించాలనే డిమాండ్‌తో సోమవారం సాయంత్రం వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ధర్నా చేపట్టాయి. కర్రలతో ఔరంగజేబు నకిలీ సమాధి ఒకదానిని ఏర్పాటు చేసి తగలపెట్టారు. కాసేపటికే మతపరమైన ప్రతులు తగలబెట్టారని ప్రచారం రేగింది. ఇది కాస్త తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. కాబట్టి ఇందులో కుట్రకోణం కూడా దాగి ఉండొచ్చు అని అన్నారాయన. అయితే చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్నా సహించేది లేదని.. కులం, మతం ఏదైనా సరే ప్రజలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవాలని సూచించారాయన. అదే సమయంలో ఉద్రిక్తతలకు కారణమయ్యే వాళ్లపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలంతా సమన్వయంతో పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు



సహకరించాలని అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే.. గత రాత్రి నాగ్‌పూర్ లో భారీ ఎత్తున విధ్వంస కాండ జరిగింది. రాళ్లు రువ్వుకుంటూ.. పలు వాహనాలకు నిప్పు పెట్టిన ఆందోళనకారులు.. పోలీసుపైకి రాళ్లు రువ్వారు. ఈ దాడుల్లో.. కేవలం పోలీసులకే 33 మందికి గాయాలైనట్లు సమాచారం. అయితే సాధారణ పౌరులు ఎంత మంది గాయపడ్డారనేదిపై అక్కడి మీడియా ఛానెల్స్ తలా ఓ ఫిగర్ చెబుతుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన చిత్రంలో లీడ్ రోల్ శంభాజీగా విక్కీ కౌశల్ శంభాజీ భార్య యేసుబాయిగా రష్మిక, ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా తమ ఫెర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ టైంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఈ చిత్రాన్ని ఆకాశానికి ఎత్తారు. మరాఠా యోధుడు శంభాజీ పోరాటాన్ని, త్యాగాన్ని ఇప్పటి తరానికి తెలియజేసిన ఈ చిత్రం నిజంగా ఓ అద్భుతమంటూ కొనియాడారు.

## 65 సార్లు రక్తదానం చేసిన జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 18:** జగిత్యాల జిల్లా భీమారం మండలం లింగం పేట గ్రామానికి చెందిన ఏనుగు కాంతవ్వ కాలు విరిగిపోగా జగిత్యాల లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆపరేషన్ నిమిత్తం బ్లడ్ అవసరం ఉందని అనగా వారి బంధువులు జిర్డ్స్ స్వచ్ఛంద చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ ను సంప్రదించగా రక్తదానం చేయగా వారి కుటుంబ సభ్యులు వైద్యులు అభినందించారు 65 వ సారి రక్తదానం చేస్తూ చేయిస్తున్న ఆనంద్ ను పలువురు అభినందించారు



## రేపా ఆధ్వర్యంలో ప్రవీణ్ రెడ్డి కి ఆత్మీయ సన్మానం

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 18:** అర్ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాతూరి ప్రవీణ్ రెడ్డిని రెపా (రెడ్డి ఎంప్లాయిస్ & ప్రొఫెషనల్ అసోసియేషన్) ఎల్లారెడ్డి పేట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెపా కన్వీనర్ కో కన్వీనర్ సభ్యులు పాల్గొనగా వీర్నపల్లి మండల అర్ఎంపి లు ప్రవీణ్ రెడ్డి స్వగృహంలో కలిసి ఘనంగా సన్మానించారు



## బీసీ లకు అండగా నిలిచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరిపెడ పట్టణ అధ్యక్షులు దేవర శెట్టి లక్ష్మీనారాయణ

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి మార్చి 18:** బీసీలకు అండగా నిలిచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం మరిపెడ పట్టణ అధ్యక్షులు దేవర శెట్టి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పకడ్బందీ గా కుల గణన పూర్తి చేసి...బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటా కు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ లపై ప్రేమను చాటిందని అన్నారు. రాబోయే రోజుల్లో బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుకు దూసుకుపోవడానికి ఈ ఘట్టం ఇతోధికంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ పెద్దలు పాల్గొన్నారు.



## మన్నె గూడెం లో విద్యుత్తు శాఖ ఏఈ ని మర్యాద పూర్వకంగా కలిసిన మండల యాదవ సంఘం అధ్యక్షులు రెబ్బాస్ మల్లయ్య

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 18:** జగిత్యాల జిల్లా భీమారం మండల మన్నె గూడెంలో నూతనంగా మన్నె గూడెం సబ్ సెంటర్ విద్యుత్ ఏఈ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బండారి అశోక్ నూ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన భీమారం మండల యాదవ సంఘం అధ్యక్షులు రెబ్బాస్ మల్లయ్య తో పాటు యాదవ సంఘం నాయకులు బినవేణి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉదిగిరి రమ్య ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మానభంగం కేసులో నిందితుడికి 10 ఏళ్లు జైలు శిక్ష, జరిమానా

**షణ్ముఖ వెలుగు మొగుళ్ళ పల్లి మండలం ప్రతినిధి మార్చి 18:** మానభంగం కేసులో ఒకరికి పది సంవత్సరాల శిక్షతో పాటు జరిమానాను భూపాలపల్లి సెషన్ కోర్టు న్యాయమూర్తి పి నారాయణ బాబు తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే 2019 సంవత్సరం జనవరి 19 వ తారీఖున అడవి ముత్తారం మండలం మహబూబ్ పల్లి గ్రామంలో వివాహిత మహిళ తన భర్త పనిమీద వరంగల్ కు పోగా ఆమె ఒంటరిగా తన ఇంట్లో నిద్ర పోతుండగా రాత్రి సుమారు 10 గంటల సమయములో అదే గ్రామానికి చెందిన అర్నేని నరేష్ తండ్రి మాంతయ్య అనే అతను బాధిత మహిళ ఇంట్లోకి ప్రవేశించి నిద్రపోతున్న మహిళను బలవంతంగా మానభంగం చేశాడని ఆమె అరువగా అరుపులు విని ఆమె అత్తా మామలు, మరిది రాగా వారి రాకను గమనించి నిందితుడు పారిపోయాడు ఆమె భర్త వచ్చిన తర్వాత జరిగిన విషయం చెప్పి అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై వెంకటేశ్వర్ రావు నిందితుని పై మానభంగం కేసు నమోదు చేయగా అప్పటి కాటారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడ్ల మహేష్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు తర్వాత సరియైన సాక్ష్యాధారాలతో నిందితుడిపై చార్జిషీట్ ఫైల్ చేసినారు, కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించి, కోర్టు లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కే రమేష్ అడవి ముత్తారం మరియలు కే వినోద్ పలిమెల సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టగా వాదనలు విన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు నిందితుడిపై నేరం రుజువు అయినందుకు నిందితుడికి 10 సంవత్సరాల ఆరు నెలలు కారాగార శిక్ష మరియు 1500 రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన ప్రస్తుత కాటారం డిఎస్పి రాంమోహన్ రెడ్డి, ప్రస్తుత కాటారం సీఐ నాగార్జున రావు, ప్రస్తుత అడవి ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అభినందించారు



## హుజురాబాద్ వేదికగా
# మరిన్ని టోర్నమెంట్ లు జరగాలి - వొడితల ప్రణవ్





- ముగిసిన హాకీ టోర్నమెంట్
- బహుమతులు ప్రధానం చేసిన ప్రణవ్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 18** హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న హాకీ టోర్నమెంట్ ముగిసింది. చివరి రోజున జరిగిన మ్యాచ్ లో మెదక్, నిజామాబాద్ జట్లు తలపడగా మెదక్ జట్టు విజేతగా నిలవగా, నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. గెలిచిన విజేతలకు ప్రణవ్ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ వేదికగా అనేక రకమైన క్రీడా టోర్నమెంట్ లు జరగాలని, రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో విద్యా, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, మైదానాలకు సరిపడా నిధులు కేటాయిస్తామని తెలిపారు. హాకీ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ప్రణవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## సమస్యలను వెలికి
# తీయడంలో విలేకరులదే కీలక పాత్ర

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 18:** సమాజంలోని సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని, అటువంటి జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ కలిగి ఉండాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. జర్నలిస్టులు ఈ మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకొని తమ జీవన శైలిలో మార్పులు చేసుకోవడం మేలని చెప్పారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం మాట్లాడుతూ...కేవలం సమస్యలే కాకుండా ప్రభుత్వం చేసే మంచిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని విలేకరులకు సూచించారు. టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టియూడబ్ల్యూ జె ప్రారంభమై 70 సంవత్సరాలు అవుతోందని, ఉమ్మడి జిల్లాలో 40 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ... జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి జర్నలిజం గొప్ప అవకాశం అని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదే విధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్వనిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు,వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు బాధ్యతతో వ్యవహరించాలి

...మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 18:** ప్రజల పట్ల పాలకులు బాధ్యతతో వ్యవహరించాలని మాజీ ఆర్టీఏ మెంబర్, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు పంతం కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ఎన్నికల నేపథ్యంలో పార్టీలు ప్రజలకు ఇస్తున్న వాగ్దానాలను అధికారంలోనికి వచ్చిన తరువాత ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అమలు చేయాల్సిన బాధ్యత నుండి పాలకులు తప్పుకుంటే నమ్మకం సన్నగిల్లుతుందని అభివ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజా యోగక్షేమమే లక్ష్యంగా పాలకులు పనిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## హుజురాబాద్ పాటి మీద
## ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల విరాళం






**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 18:** హుజురాబాద్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పాటి మీద ఆంజనేయస్వామి వారి ఆలయానికి భక్తులు భక్తి శ్రద్ధలతో విరాళాలు అందిస్తున్నారు. తాజాగా, ముసుకు సుష్మిత – శ్రీకాంత్ రెడ్డి ( ఎన్ఆర్ఐ ) దంపతులు రూ. 20,000 విలువైన దీపపు చెమ్మలను స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విరాళం అందించిన కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తుల సహాయ సహకారాలు దేవస్థానం అభివృద్ధికి తోడ్పడతాయని, మరింత మంది భక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐదో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అపరాధ ముత్యం రాజు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గందే శ్రీనివాస్ అన్నారు.

## డ్రగ్స్ లేని సమాజాన్ని
## సృష్టిద్దాం ... ఎస్ టి ఓ కట్ట శ్రీనివాస్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 18:** యువత మంచి భవిష్యత్తు నిర్మాణానికై డ్రగ్స్ లేని సమాజాన్ని సృష్టిద్దామని తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆలేరు ఎస్ టి ఓ కట్ట శ్రీనివాస్ అన్నారు. జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యువతను మేలుకొల్పే విధంగా ఏర్పాటు చేసిన అవగాహన కు సంబంధించిన డిస్ ప్లే ను ఎస్ టి ఓ శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలోచనను ఆచరణలో పెట్టాలనే ఉద్దేశంలో భాగంగా ముందడుగు వేస్తున్న సంస్థ జనని స్వచ్ఛంద సేవా సంస్థ అని కొనియాడారు. డ్రగ్స్ మరియు అనేక రకాలైన మాదక ద్రవ్యాల వలన పెడదారి పడుతున్న యువత సన్మార్గంలో నడుచుకునే లా అవగాహన కల్పిస్తున్న జనని సంస్థ ఇంకా పలు కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప, సంస్థ అధ్యక్షుడు మైదం భాస్కర్, కన్వీనర్ కుంతావత్ కమలాకర్, సంస్థ సభ్యులు జూకంటి సైదులు, ఆలేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు
## 50 వేల రూపాయల విరాళం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 18:** పెబ్బేరు మండలం లోని రంగాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం నెల రోజుల క్రితం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో కొంత మంది దాతలు సహకరించి పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ కు అందజేయడం జరిగింది. మంగళవారం ట్రాక్టర్ అసోసియేషన్ నుంచి 25 మంది ట్రాక్టర్ ఓనర్లు 50 వేల రూపాయలు కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఎన్నో దొంగతనాలు జరిగి చాలా మంది నష్టపోయారని,నేరాల అదుపునకు, ప్రమాదాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామంలో దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, ట్రాక్టర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు బెరికి లక్ష్మణ్, దాది శేఖర్, బండ మీది గోవిందు, గడ్డం శేఖర్,మండ్ల నరేష్,గొల్ల రాముడు, బండ మీది కురుమన్న, మండ్ల గట్టన్న ,గడ్డం చెన్నకేశవులు, ఎండి సలీం,ఎర్ర రాముడు, పిట్ట గణేష్,కావలి ఊషన్న తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 23, 24 తేదీల్లో జాతీయ స్థాయి క్రీడలు

... ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 18:** ఈనెల 23, 24 తేదీల్లో నెహ్రూ యువ కేంద్ర యాదాద్రి భువనగిరి జిల్లా సౌజన్యంతో ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక ఆలేరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య మంగళవారం తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, షార్ట్ పుట్, చెస్, క్యారం తదితర క్రీడల నిర్వహణలో భాగంగా విజేతలైన క్రీడాకారులకు జట్టు షీల్డ్ తో పాటు వ్యక్తి గత బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 22 వ తేదీ లోపల ఎంట్రీస్ పంపించాలని, వివరాల కోసం 9848387964 మొబైల్ నెంబర్ లో సంప్రదించాల్సిందిగా కోరారు.

## విద్యార్థులచే తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి మార్చి 18**: మహాదేవ్ పూర్ జడ్పీ హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో పాఠశాల విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభ అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు పి. సరిత మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో విలువలతో కూడిన విద్యను నేర్చుకొని, సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులు కు పాదపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు మాటాడుతూ పిల్లలు కాంపిటీటివ్ స్పిరిట్ తో ముందుకెళ్లి ఎవరైతే పది పాయింట్లు సాధిస్తారో వారందరికీ ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తానని, నాతో పాటుగా ఇంకా కొంత మంది దాతలు ఆర్థిక సహాయం చేయుటకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చదువులో పోటీ పడుతూ ముందుంటే ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు చెప్పినట్టు వినాలని వారిని గౌరవించాలని ఇష్టంగా చదువుకొని తల్లిదండ్రులకు చదివు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుధారాణి సరితాదేవి హెూలీ పాషా శ్రీనివాస్ వసుదప్రియ ఇ.వీరేశం లీలరాణి ఫర్హానా కౌసర్, రజిత, సాహెద బేగం ప్రసూనా పూర్ణిమ ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్ -14 ఫుట్ బాల్
## క్రీడల్లో పాల్గొన్న ఆదర్శ పాఠశాల విద్యార్థి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 18:** ఈ నెల 14,15,16 తేదీల్లో వనపర్తి లో జరిగిన 68 వ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలుర విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జట్టు తరపున పెబ్బేరు ఆదర్శ పాఠశాల 7వ తరగతి విద్యార్థి అయాన్ పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జట్టును రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడానికి ప్రముఖ పాత్ర పోషించాడని ప్రిన్సిపాల్ డా. తూర్పింటి నరేశ్ కుమార్ తెలిపారు. అయాన్ ను ప్రిన్సిపాల్ డా. తూర్పింటి నరేశ్ కుమార్, పి.డి కమలాకర్,ఉపాధ్యాయ బృందం అభినందించారు

## సీసీ రోడ్ల శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు బచ్చన్నపేట మండల ప్రతినిధి మార్చి 18:** బచ్చన్నపేట మండల కేంద్రం బీడీ కాలనీలో సీసీ రోడ్డు పనులను బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ప్రారంభించారు అనంతరం బాల్ రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషి వల్ల ఈ రోడ్డు మంజూరు అయ్యినట్టు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ తరుపున మరియు బీడీ కాలనీ వాసుల తరపున ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మా చారి, జనరల్ సెక్రెటరీ అల్వాల ఎల్లయ్య నాయకులు దాచేపల్లి రాజయ్య,నర్సింగ్ రావు,మచ్చా సుధాకర్,కొండ హరికృష్ణ,కన్ని, అభి వర్మ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ యువత రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 18:** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం కొత్తగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద ఎస్సి, ఎస్టీ, బీసి వర్గాలకు చెందిన యువతకు ఆయా కార్పొరేషన్ ల ద్వారా రుణాలను అందజేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మందికి రుణాలు ఇవ్వడానికి 6 వేల కోట్లను మంజూరు చేసింది. ఒక్కరికి గరిష్టంగా 3 లక్షలను ఇవ్వనుంది. కోరుట్ల నియోజకవర్గానికి చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ లకు ఎటువంటి నిధులు ఇవ్వకుండా వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని దీనివల్ల యువత ఉపాధి అవకాశాలు పొందలేక పోయిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వీటికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తోందని ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం కు శ్రీకారం చుట్టిందని దీనిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు కృత్ఞతలు తెలియజేశారు

## బిసి రిజర్వేషన్లు బిల్లును ఆమోదించడం హర్షనీయం

టి పిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 18 :** బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని టి పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టినందుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లుకు న్యాయస్థానాల్లో ఆటంకాలకు అవకాశం ఉన్నందున భారత రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ద్వారా బిసిలకు స్థానిక సంస్థలు, విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేయడం అభినందనీయమని అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మక మని, తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని టి పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి మార్చి 18:** మల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభించారు .ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయ రాష్ట్ర చైర్మన్ వై. శోభ బ్రాంచ్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ బ్రాంచ్ తో కలుపుకొని మొత్తం 928 బ్రాంచ్ లు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లు ఉన్నాయని ఖాతాదారులకు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ చంద్రు రాజ నరేందర్, సీనియర్ మేనేజర్ లక్ష్మి నారాయణ రెడ్డి, రికవరీ మేనేజర్ దురిషెట్టి శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ రవి వర్మ, క్యాషియర్ సల్ల సురేష్, ఇతర మండలాల మేనేజర్లు గోపి, కిరణ్, బాలాజీ, సిబ్బంది శ్రుతి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం గారు కోరుట్ల నియోజకవర్గాన్ని ఆదుకోండి

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి మార్చి 18 :** శాసన సభ సమావేశాల్లో భాగంగా జీరో అవర్ లో కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తీసుకువచ్చారు 1.ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతుందని గ్రామీణ నియోజకవర్గం అయినా కోరుట్ల మెట్ పల్లి రెండు మున్సిపాలిటీ లు ఉన్నాయని గత ప్రభుత్వంలో కేసీఆర్ కేటీఆర్ మున్సిపాలిటీల అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారని తెలిపారు నా చెప్పులు అరిగేలా తిరిగినా ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉందని ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు. 2 . మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి శిధిలావస్థకు వచ్చి పెచ్చులు పడుతుందని వైద్య శాఖ మంత్రికి పలుమార్లు విన్నవించగా వారు సంతకం చేశారు కానీ నిధులు మంజూరు కావడం లేదని వాపోయారు. మెట్ పల్లి పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి నిత్యం పేద ప్రజలు వైద్యం కొరకు వచ్చే ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరించడానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు 3 . మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో సుమారు 350 మందికి రుణమాఫీ కాలేదు. కానీ డిప్యూటీ సి.ఎం మొన్న అసెంబ్లీ లో రుణమాఫీ సంపూర్ణంగా చేశామని చెప్పారు. రుణ మాఫీ కానీ ఆ గ్రామ రైతులు కలెక్టర్ కు ప్రజావాణి లో మాకు రుణమాఫీ కాలేదు అని వినతి పత్రం ఇవ్వడానికి వెళితే వాళ్ళని అరెస్ట్ చేశారు. అలాగే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రభుత్వం తమ సమస్యలు చెప్పుకునే వారికి ముందస్తు అరెస్ట్ లు చేస్తుందని వాపోయారు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అందరికి రుణమాఫీ అయ్యిందని అంటున్నారు. ప్రభుత్వం ఒకసారి రుణమాఫీ పై క్రాస్ చెక్ చేసుకొని అందరికి రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు

4 . మల్లాపూర్ మండలంలోని రేగుంట మాటు కాలువ సుమారు రెండు వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తుందని ఆ కాలువలో సహజంగా ఏర్పడిన చిన్న చిన్న అడ్డంకులను సుమారు 2 కోట్ల నిధులు కేటాయించి మరమ్మతులు చేసినట్లయితే రేగుంట,వెంపల్లి గ్రామాల పరిధిలో రెండు వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని కావున నిధులు మంజూరు చేయాలని




కోరారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సి.ఎం ఫైనాన్స్ మినిష్టర్ లు నియోజకవర్గం పై దృష్టి పెట్టి నిధులు కేటాయించాలని అసెంబ్లీ లో కోరారు.

# బీసీ బిల్లు ఆమోదం పై మేడిపల్లి భీమారం మండల కేంద్రాల్లో సంబరాలు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 18:** జగిత్యాల జిల్లా మేడిపల్లి భీమారం మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మెదటిసారిగా కుల గణన నిర్వహించి అసెంబ్లీలో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో స్వీట్స్ పంచి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాజీ జడ్పిటిసి కుందారపు జలందర్ మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మ్యాదరి లాజర్ సోషల్ మీడియా ఇంచార్జి డప్పు ప్రేమ్ సాగర్ సీనియర్ నాయకులు దాసరి శంకర్ ఉరుమడ్ల నర్సయ్య శ్రీ పాటి దామోదర్ చిట్యాల రాజేష్ ఎడ్ల లక్ష్మి నర్సయ్య కొంద్ర గంగాధర్ గడ్డం దశరథ రెడ్డి దుంపల శ్రీనాథ్ వినయ్ రెడ్డీ దామెర సల్మాన్ భీమారం మండల కాంగ్రెస్ నాయకులు నీరటి మల్లేశం




బక్కూరి నరేష్ చెక్క పల్లి సంజీవ్ ముంజ కిషన్ గౌడ్ బురం అరుణ్ కుమార్ ఉమ్మడి రవి ఉత్కం శంకర్ గౌడ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి

లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, మార్చి 18:** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ & బి గెస్ట్ హౌస్ లో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చులతో కుదేలైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ స్వాంతన కలిగిస్తుందన్నారు, గత ప్రభుత్వంలో కన్న మిన్నగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో త్వరితగతిన చెక్కుల పంపిణి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు తో పాటు జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్



తాజుద్దిన్, జిల్లా మైనార్టీ నాయకులు ఎండీ అఫ్సర్ విష్ణు బుచ్చిబాబు కారంపూడి ఉపేందర్, దేవర శెట్టి లక్ష్మినారాయణ,బోడ రమేష్ నాయక్, లెజెండ్ పర్శురాములు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపు నిర్ణయం చారిత్రాత్మకం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, మార్చి 18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీర్మానం చారిత్రాత్మక నిర్ణయమని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించినందుకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ ఎదురుగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్, చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నత్తిని దృష్టిలో పెట్టుకుని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు చేపట్టిన కార్యక్రమం అమలు జరిపే క్రమంలో అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం గొప్ప నిర్ణయమని అన్నారు, మున్ముందు ప్రభుత్వం సబ్బండ వర్ణాల వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు మరిపెడ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, జిల్లా మైనార్టీ నాయకులు అఫ్సర్,జిల్లా కార్యదర్శి గుగులోతు రవి,సీనియర్ నాయకులు కొండం దశరథం, సూర బోయిన ఉప్పలయ్య,గుండగాని వేణు,మండల యూత్ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్,గంధసిరి బిక్షపతి గౌడ్ ,అల్వాల ఉపేందర్,లెజెండ్ పర్శురాముల తదితరులు పాల్గొన్నారు.